# 7

# ఒక నూతన నిబంధన

## (యిర్మీయా 31)

దేవుడు తన ప్రజలతో నిబంధననుచేసి వాటిని కొనసాగించేవాడిగా పాత నిబంధనలో కనబడుతుంది. “నిబంధన” అనేది దేవుడు తన ప్రజలతో చేసుకునే ఒప్పందం. ఇందులో దేవుడు తన దయకు ప్రతిస్పందించిన ప్రజలను తన కృపచొప్పున ఆశీర్వదిస్తాడు.

### దేవుని నాలుగు నిబంధనలు మరియు మరో నిబంధన

ప్రజలలో దేవుడు చేసిన నాలుగు నిబంధనలు పాత నిబంధనలో పేర్కొనబడ్డాయి:

1. *నోవహుతో దేవుని నిబంధన.* ఆదికాండము 6:18లో రాబోవు జలప్రళయంనుండి నోవహును, అతని కుటుంబాన్ని దేవుడు రక్షిస్తాడని వాగ్దానం చేశాడు. తరువాత (ఆదికాండము 9:11) ఆయన ఎన్నటికీ జలప్రళయంచేత ఈ భూమిని నాశనం చేయనని వాగ్దానం చేశాడు.

2. *అబ్రాహాముతో దేవుని నిబంధన.* ఆదికాండములో (12; 15; 17 అధ్యాయాలలో) దేవుడు అబ్రాహామును తనను అనుసరించుటకు పిలిచాడు, అతడ్ని ఆశీర్వదించి ఒక గొప్ప జనాంగముగా చేసి, అతనిని ఈ లోకమంతటికీ ఆశీర్వాదముగా చేస్తానని వాగ్దానం చేశాడు. ఈ నిబంధన ద్వారా అబ్రాహాము సంతతి అయిన ఇశ్రాయేలు జనాంగం ఏర్పడింది. ఇందులోనుండి క్రీస్తు జన్మించాడు. ఈ రకంగా భూమియందలి సకల జనులు ఆశీర్వదించబడ్డారు.

3. *దావీదుతో దేవుని నిబంధన.* 2 సమూయేలు 7లో దావీదు “మందిరమును” కట్టుటకు తన ఆశను దేవునితో వెలిబుచ్చగా, దేవుడే అతనికి ఒక “ఇంటిని” (సంతతిని) నిర్మిస్తానని వాగ్దానం చేశాడు. ఇక్కడ కూడ “దావీదు కుమారుడైన” క్రీస్తు ద్వారా ఈ వాగ్దానం నెరవేరింది. ఈయన రాజ్యము శాశ్వతకాలము నిలిచియుండునది.

4. *ఇశ్రాయేలుతో దేవుని నిబంధన.* ఇశ్రాయేలీయులను 400 సంవత్సరముల ఐగుప్తు బానిసత్వమునుండి విడిపించిన తరువాత (నిర్గమకాండము 20), సీనాయి పర్వతము యొద్ద మొదటిసారిగా దేవుడు ఇశ్రాయేలుతో నిబంధన చేశాడు. ఇందులో ఆయన ఇశ్రాయేలీయులకు దేవుడనైయుంటానన్న వాగ్దానం, వారు తనకు స్వజనులైయుంటారని, మరియు మోషే ద్వారా ఆయన వారికి ఇవ్వబోయే ధర్మశాస్త్రమునకు వారు విధేయులై యుంటారన్న వారి సమర్పణ ఇందులోని భాగము. ధర్మశాస్త్రము మోషే ద్వారా ఇవ్వబడడం వలన, అతనికి నిబంధనలో ముఖ్య పాత్ర ఉండుట మూలమున ఇది సాధారణముగా “మోషే నిబంధనగా” పిలువబడుతుంది. కానీ ఈ నిబంధన మోషే మరియు దేవునికి మధ్య ఉన్నది కాదుగాని, దేవుడు మరియు ఇశ్రాయేలు జనాంగమునకు మధ్య జరిగినది.

రాబోవు ఐదవ నిబంధన గురించి కూడ పాత నిబంధన మాట్లాడుతుంది. కాని, దీని గురించి పాత నిబంధనలో వ్రాయబడినప్పటికి ఇది చోటు చేసుకోలేదు. ఈ “క్రొత్త నిబంధన”

యిర్మీయా 31:31–34లో చెప్పబడింది: " 'ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదా వారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నది'; ఇదే యెహోవా వాక్కు. ..."

దేవునికి ఎదురు తిరిగిన జనుల మీదికి దేవుని తీర్పు రాబోతుందని యిర్మీయా ప్రకటించడం గురించి యిర్మీయా గ్రంథంలోని మొదటి ఇరవై తొమ్మిది అధ్యాయాలు వివరిస్తున్నాయి. ఈ ప్రవచన సమయానికి ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు అష్షూరీయులచేత చెర పట్టబడి, నాశనం చేయబడింది. యిక ఇప్పుడు ఇదే రకమైన నాశం బబులోనీయుల నుండి యూదా రాజ్యము మీదికి రాబోతుంది. దీనిని గురించిన అనేక ప్రవచనములు పాత నిబంధనలో వ్రాయబడ్డాయి. అలాగే చెరకాలము తరువాత మంచి రోజులు రాబోతున్నాయని ఈ ప్రచనములు కూడా తెలియజేస్తున్నాయి. వినాశనం తప్పనిసరి అయినా, దేవుడు ఇశ్రాయేలును విడిచిపెట్టలేదు. వారిని మరలా ఆశీర్వదిస్తానని ఆయన వాగ్దానం చేశాడు.

యిర్మీయా కూడ ఇతర ప్రవక్తలవలె నాశనం మరియు నిరీక్షణ గురించి తన సందేశమును యిచ్చాడు. వినాశమును గురించిన సందేశము 1 నుండి 29 అధ్యాయములలో వ్రాయబడగా, నిరీక్షణను గురించిన సందేశం 30వ అధ్యాయం నుండి ఆరంభమవుతుంది:

> "ఇశ్రాయేలు దేవుడగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు – రాబోవు దినములలో నేను ఇశ్రాయేలువారును యూదావారునగు నా ప్రజలను చెరలోనుండి విడిపించి, వారి పితరులకు నేనిచ్చిన దేశమును వారు స్వాధీనపరచుకొనునట్లు వారిని తిరిగి రప్పించెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడు. కావున నేను నీతో చెప్పిన మాటలన్నిటిని ఒక పుస్తకములో వ్రాసియుంచుకొనుము" (2, 3 వచనాలు).

వినాశనం తరువాత జరిగే పునరుద్ధరణను గురించిన వాగ్దానముల ప్రవచనం పాత నిబంధన ప్రవక్తలకు కొంచెం కష్టమైనాగాని, పునరుద్ధరణను గురించిన ఆశకు యిర్మీయా ప్రత్యేక రీతిలో మార్గమిచ్చాడు. దేవుడు మరియు తన ప్రజలకు మధ్యనున్న నూతన నిబంధన గురించిన ప్రవచనం కేవలం యిర్మీయా 31:31–34లోనే కనబడుతుంది. యిర్మీయా ప్రకారం, ఇదివరకటి నిబంధనలోని ఆశీర్వాదములకంటే ఈ నిబంధనలోని ఆశీర్వాదములు మరి ఎక్కువగా దేవుడు ఇవ్వనున్నాడు:

> – ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇదే యెహోవా వాక్కు. అది ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన దినమున, వారి పితరులతో నేను చేసిన నిబంధన వంటిది కాదు; నేను వారి పెనిమిటినైనను వారు ఆ నిబంధనను భంగము చేసికొనిరి; యిదే యెహోవా వాక్కు. ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను చెయబోవు నిబంధన యిదే. వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయము మీద దాని వ్రాసెదను; యెహోవా వాక్కు ఇదే. నేను వారికి దేవుడనై యుందును, వారు నాకు జనులగుదురు; వారు మరి ఎన్నడును – యెహోవానుగూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికిగాని, తమ సహోదరులకుగాని ఉపదేశము చేయరు; నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పులేమి ఘనులేమి అందరును నన్నెరుగుదురు; ఇదే యెహోవా వాక్కు (31–34 వచనాలు).

## నూతన నిబంధనను గురించిన యిర్మీయా ప్రవచనం

యిర్మీయా 31లో పేర్కొనబడిన నిబంధన యొక్క "నూతనత్వం" ఏమిటి? ఇదివరకటి

నిబంధన వలెగాక దీనికున్న ప్రత్యేకత ఏమిటి? నూతన నిబంధన యొక్క లక్షణాలను యిర్మీయా ప్రవచనం తెలియజేస్తుంది:

1. *ఇది భవిష్యత్తులో రాబోవునది.* ఎప్పుడు అన్న సమయాన్ని ఖచ్చితంగా యిర్మీయా చెప్పలేదు గాని "... దినములు వచ్చుచున్నవి" (31:31) అని మాత్రం చెప్పాడు. భవిష్యత్తు గురించి చెప్పేటప్పుడు పాత నిబంధన ప్రవక్తలెవరూ ఖచ్చితమైన సమయాన్ని చెప్పలేదు. "ఆ దినముల తరువాత," "తరువాత దినములలో" లేదా "తరువాత" అన్న మాటలను, దేవుడు ప్రజల పక్షమున కార్యమును జరిగించుతాడన్న నిశ్చయతను వారికి కలిగించుటకు వాడేవారు. నూతన నిబంధన ఖచ్చితంగా ఎప్పుడు ప్రారంభమవుతుందన్న సమయాన్ని యిర్మీయా ఇవ్వకపోయినాగాని, మెస్సీయ యొక్క కాలంలోనే అది జరుగుతుందన్న భావన ప్రజల మనస్సులలో స్థిరపడిపోయింది. దేవుని అభిషిక్తుడు వచ్చినప్పుడు, క్రొత్త నిబంధన కాలంలోనే అతడు పనిచేస్తాడు.

2. *ఇశ్రాయేలు గోత్రములను మరియు యూదాను ఇది తిరిగి సమైక్యపరుస్తుంది.* క్రొత్త నిబంధన "ఇశ్రాయేలువారితోను, యూదావారితోను" (31 వచనం) చేయబడుతుందని యిర్మీయా తెలియజేస్తున్నాడు. ఈ వాగ్దానము ప్రాముఖ్యత సంతరించుకోవడానికి రెండు కారణాలున్నాయి. మొదటిగా, సొలొమోను కాలం తర్వాత, మూడు వందల సంవత్సరాల క్రితం దేశం రెండుగా చీలిపోయింది. రెండవదిగా, ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలుగా ఏర్పడిన పది గోత్రముల వారి బలమైన రాజకీయ సైన్యంలా ఎదుగలేకపోయారు. అష్షూరీయుల చేతిలో ఓడపోయి చెరపట్టబడ్డారు. పునరుద్ధరణ అనేది కేవలం వారి జాతికి మాత్రమే చెందినదికాదు. పునరుద్ధరించబడిన "ఇశ్రాయేలు" అనేది "అన్ని దేశములను" సూచిస్తుందని యిర్మీయా ఇదివరకే చెప్పాడు. (చూడు 3:16-18; యిర్మీయా 31లో ఆశీర్వాదపు ప్రాపంచిక దృక్పథం కనబడదు.)

3. *ఇది ప్రజల హృదయాలలో నిలిచిపోతుంది.* దేవుని యెడల ఇశ్రాయేలీయులు చేయవలసిన బాధ్యతలకు మరియు విధులకు ప్రధానంగా పాత నిబంధన ఇవ్వబడింది. ఈ విధులను వారు అనుసరించడంవలన దేవుడు కోరుకున్న విధంగా వారు పరిశుద్ధులై యుంటారు. "వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని వ్రాసెదను" (33 వచనం) అని యిర్మీయా పేర్కొంటున్నాడు. మరో మాటలో చెప్పాలంటే, నూతన నిబంధన ప్రజల జీవితాలలో ఒక భాగమైపోతుంది. కాబట్టి వారు మనసారా దేవుని చిత్తమును జరిగిస్తారు. హృదయపూర్వక తిరుగుబాటు అనేది పాత నిబంధనలో క్రొత్తేమి కాదు. "... మరియు నీవు బ్రదుకుటకై నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను, నీ దేవుడైన యెహోవాను ప్రేమించునట్లు నీ దేవుడైన యెహోవా తనకు లోబడుటకు నీ హృదయమునకును, నీ సంతతివారి హృదయమునకును సున్నతిచేయును" అని మోషే ద్వితీయోపదేశకాండం 30:6లో తెలియజేస్తున్నాడు. దేవుని ప్రజలు పాత నిబంధనను దేవుడాశించిన రీతిలో తమ హృదయములలో ఉంచుకొనలేదు కానీ క్రొత్త నిబంధనలో ఇది సాధ్యమేనని యిర్మీయా చెప్తున్నాడు.

4. *బోధింపబడనవసరం లేకుండగానే అందరు దీన్ని ఎరిగియుంటారు.* ... "మరి ఎన్నడును - యెహోవాను గూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికిగాని తమ సహోదరులకు గాని ఉపదేశము చేయరు; ... అల్పులేమి, ఘనులేమి అందరును నన్నెరుగుదురు" (34

వచనం). పాత నిబంధన ప్రకారం, అబ్రాహాము సంతతివారైన ఇశ్రాయేలీయులందరూ దేవుని నిబంధన ప్రజలు. కానీ ఇశ్రాయేలులోని ప్రతి నూతన తరంవారు దేవుని మార్గములను బట్టి బోధింపబడాలి. దేవున్ని ఎరుగుటకు వారు నేర్చుకోవాలి, కానీ నూతన నిబంధనలో మాత్రం అందరు "దేవున్ని ఎరిగియుంటారు" ఎందుకంటె నిబంధన జనులుగా వారుండుటకు ఇదే ప్రాథమిక అర్హత.

5. *ఇది భంగము చేయబడదు.* "అది ... వారి పితరులతో నేను చేసిన నిబంధన వంటిదికాదు; ... వారు ఆ నిబంధనను భంగము చేసికొనిరి" అని యిర్మీయా 32వ వచనంలో వ్రాస్తున్నాడు. పాత నిబంధన యొక్క విధులు, నియమములను ఇశ్రాయేలు మాటి మాటికి అతిక్రమించింది. నిబంధనలోని తన విధులను దేవుడు సక్రమంగా నిర్వర్తించినా గాని, ఇశ్రాయేలీయులు మాత్రం వారి విధులను నిర్వర్తించడంలో విఫలమయ్యారు. నిబంధన స్థాపించబడిన వెంటనే బంగారు దూడను పూజించుట ద్వారా (నిర్గమకాండము 32) ఆ నిబంధనకు వారు అవిధేయతను చూపించారు. వారి చరిత్ర అంతటిలోనూ ప్రాయశ్చిత్తములు ఎన్నో చేయవలసివచ్చింది. ఇశ్రాయేలీయులు తన దేవునితో చేసుకున్న నిబంధనను కాపాడుకోలేక పోయారన్న విషయాన్ని అపొస్తలుల కార్యములు 7వ అధ్యాయములో స్తెఫను వివరిస్తున్నాడు. వారి మీద బలమైన తప్పుమోపి, తన ప్రసంగమును ముగించాడు:

> ముష్కరులారా, హృదయములను చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లనివారలారా, మీ పితరులవలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదురించుచున్నారు. మీ పితరులు ప్రవక్తలలో ఎవనిని హింసింపక యుండిరి? ఆ నీతిమంతుని రాకనుగూర్చి ముందు తెలిపిన వారిని చంపిరి. ఆయనను మీరు ఇప్పుడు అప్పగించి హత్య చేసినవారైతిరి. దేవదూతల ద్వారా నియమింపబడిన ధర్మశాస్త్రమును మీరు పొందితిరిగాని దానిని గైకొనలేదు (అపొస్తలుల కార్యములు 7:51-53).

నూతన నిబంధన విభిన్నమైనదని, ఇది భంగము చేయబడనిదని యిర్మీయా ద్వారా దేవుడు వాగ్దనం చేస్తున్నాడు.

6. *దీనికి అంతం లేదు.* నూతన నిబంధనను గురించిన వాగ్దానమును యిర్మీయా ఈలాగు కొనసాగిస్తున్నాడు. "ఆ నియమములు [ప్రకృతిలోని నియమములు; 35 వచనం] నా సన్నిధినుండకుండ పోయినయెడల ఇశ్రాయేలు సంతతివారు నా సన్నిధిని ఎన్నడును జనముగా ఉండకుండపోవును; ఇదే యెహోవా వాక్కు" (36 వచనం). నూతన నిబంధన యొక్క స్థిరత్వము పాతదానితో పోల్చతగదు. ఒకసారి ఈ నిబంధన స్థిరపరచబడితే, మరియొక నిబంధన అవసరం మరి ఎన్నడునుండదు.

7. *ఇది సంపూర్ణ క్షమాపణనిస్తుంది.* నూతన నిబంధనలోని ఘనమైన వాగ్దానం 34వ వచనం రెండవ భాగంలో మనకు కనబడుతుంది: "నేను వారి దోషములను క్షమించి వారిపాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను." దేవుని ధర్మశాస్త్రమును వారి అతిక్రమించడమనే విషయంలో క్షమాపణను గురించినది నిజంగా గుర్తించదగ్గది.

### దేవుని నూతన నిబంధన స్థాపించబడుట

నూతన నిబంధన ఎప్పుడు స్థాపించబడుతుందన్న ఖచ్చితమైన సమయాన్ని యిర్మీయా ఇవ్వలేదని మనం గ్రహించాము కానీ క్రొత్త నిబంధన గ్రంథకర్తలు మాత్రం అలాకాదు.

సిలువలో క్రీస్తు యేసుని మరణంతోనే నూతన నిబంధన స్థాపించబడిందని నూతన నిబంధన గ్రంథకర్తలు నొక్కి చెప్తున్నారు. యేసు ప్రభువు ఆఖరి బల్ల ఆరాధనలో తన శిష్యులతో కలిసి పాలుపొందినప్పుడు, దీనిని ఆచరించుటకు ఆయన ఏర్పాటు చేశాడు. యిర్మీయా చెప్పిన క్రొత్త నిబంధన తన మరణం ద్వారానేనన్న సత్యమును తెలియ చెప్పాడు: "ఆ ప్రకారమే భోజనమైన తరువాత ఆయన గిన్నెయు పట్టుకుని – ఈ గిన్నె మీకొరకు చిందింపబడుచున్న నా రక్తమువలనైన క్రొత్త నిబంధన" అని చెప్పాడు (లూకా 22:20).

యేసు క్రీస్తుని రాక మరియు మరణముతో నూతన నిబంధన స్థిరపరచబడిందని అనేక క్రొత్త నిబంధన వాక్య భాగములు తెలియజేస్తున్నాయి. యిర్మీయా చెప్పిన ప్రవచనములు అన్నియు నెరవేరాయి లేదా నెరవేరుతూ ఉన్నాయి.

1. *ప్రవచన ప్రకారము గానే, క్రొత్త నిబంధన స్థిరపరచబడింది.* యిర్మీయా నుండి ఆరువందల సంవత్సరముల తరువాత యేసు వచ్చాడు. నూతన నిబంధన స్థిరపరచడం తన ద్వారానే అని ఆయన ఎరిగియున్నాడు (లూకా 22:20 చూడు). లూకా 4:18, 19లో నజరేతులోని సమాజమందిరమునకు ఆయన వెళ్ళి యెషయా 61:1, 2లోని మెస్సీయాను గురించిన ప్రవచనాలను చదివి "నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని" వారితో లూకా 4:21లో ప్రవచనం యేసులో నెరవేరడమును గురించి పౌలు యిలా వ్రాస్తున్నాడు,

> అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను (గలతీయులకు 4:4, 5).

క్రైస్తవులు (క్రీస్తు మరణం నుండి ఈనాటి వరకు) క్రొత్త నిబంధనలో జీవించుచున్నారని క్రొత్త నిబంధన స్పష్టం చేస్తుంది. క్రీస్తు వలననే యిర్మీయా 31లోను ప్రవచనములు మనకు ఆశీర్వాదములయ్యాయి.

2. *నూతన నిబంధన ప్రజలను పునరుద్ధరించింది.* పునరుద్ధరించబడిన ఇశ్రాయేలు ద్వారా అన్ని దేశములు దేవుని యొద్దకు సమకూర్చబడతాయని యిర్మీయా ప్రవచించాడు (3:16–18). క్రీస్తు యేసు నందలి విశ్వాసులు, యూదులు మరియు అన్యులు కలిసి దేవుని నూతన నిబంధన జనముగా "నూతన ఇశ్రాయేలు" అవుతారని క్రొత్త నిబంధన తెలియజేస్తుంది. "క్రొత్తసృష్టి పొందుటయేగాని సున్నతిపొందుటయందేమియు లేదు, పొందక పోవుటయందేమియు లేదు. ఈ పద్ధతిచొప్పున నడుచుకొనువారికందరికి, అనగా దేవుని ఇశ్రాయేలునకు సమాధానమును కృపయు కలుగును గాక" (గలతీయులకు 6:15, 16; RSV) అని పౌలు వివరిస్తున్నాడు. "సువార్తను (క్రీస్తును గురించిన శభవార్త) గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. "ఏలయనగా నమ్ము ప్రతివానికిని, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది" అని రోమీయులకు 1:16 నొక్కి చెప్తుంది. క్రీస్తు సిలువ ద్వారా దేవుడు యూదులకును, అన్యులకును "మధ్యనున్న గోడను పడగొట్టి" ఉభయులను ఏకము చేసెను (ఎఫెసీయులకు 2:14) అని పౌలు ఎఫెసీ పత్రికలో వ్రాస్తున్నాడు. మరో మాటలో చెప్పాలంటే, "నూతన ఇశ్రాయేలు" యూదులు మరియు అన్యులు ఏకమైయుండుటవలన ఏర్పడింది. రాజకీయపరంగా దేవుడు యూదా, ఇశ్రాయేలును పునరుద్ధరించలేదు గాని, ఆత్మీయంగా దేవుడు వారిని పునరుద్ధరించాడు.

క్రీస్తు ద్వారా అన్యులను ఆయన ఆత్మసంబంధమైన గృహముగా నిర్మించాడు.

3. *ప్రజల హృదయముల మీద నూతన నిబంధన వ్రాయబడింది.* క్రీస్తు సువార్త ద్వారా మనం జరిగించవలసిన నీతి ధర్మశాస్త్ర విధులు, నియమములకనుగుణంగా నుండవలసిన అవసరం లేదుగాని, నీతియుక్తమైన జీవనము సాగించుటకు మనలను పిలిచిన మన ప్రియ రక్షకుని జ్ఞానమునకు తగినట్లుగా యుండాలి (మనం ఎలా జీవించాలన్నది వాక్యములో వ్రాయబడియుంది కాబట్టి మనకు ఇప్పటికీ "విధులున్నాయి.") దేవుడు మనకు ఇచ్చింది మరో నూతన ధర్మశాస్త్రంకాదుగాని, మనం జీవించుటకు క్రొత్త ధైర్యమును (క్రీస్తు సిలువ) మరియు క్రొత్త శక్తిని (పరిశుద్ధాత్ముడు) ఆయన ఇచ్చాడు. (చూడు అపొస్తలుల కార్యములు 2:38; 5:32; రోమీయులకు 8:6-14; ఎఫెసీయులకు 1:11-14.)

4. *నూతన నిబంధనలోని వారందరూ తమ దేవుని ఎరిగియుంటారు.* అబ్రాహాము యొక్క శరీరిక సంతతివారే పాత నిబంధనలో యుండేవారు. ఒక వ్యక్తి ఇశ్రాయేలీయునిగా జన్మించినంత మాత్రాన అతడు దేవునికి విధేయుడైయుంటాడన్న నియమం లేదు. దేవుడు చేసిన నిబంధన ఇది. ఇందుకు భిన్నముగా, నూతన నిబంధన స్వరూపములో ఆత్మీయమైనది. ఒక వ్యక్తి యేసును దేవుని కుమారునిగా, మెస్సీయాగా నమ్మి, బాప్తిస్మము ద్వారా నిబంధన లోకి ప్రవేశింపగలిగితేనే అతడు లేదా ఆమెకు ఇందులో భాగముంటుంది (చూడు అపొస్తలుల కార్యములు 2:37, 38; గలతీయులకు 3:26, 27; రోమీయులకు 6:3-5). ఈ నిబంధనలో పాలివారైయుండుటకు విశ్వాసం అవసరం కాబట్టి ఎవరూ కూడా ప్రత్యేకించి దేవుని గురించి బోధింపబడనవసరం లేదు. (దీనర్థం, నిబంధనకు *బయట*నున్న వారికి దేవుని గురించి బోధింపనవసరంలేదని కాదు; చూడు మత్తయి 28:18-20.)

5. *క్రొత్త నిబంధన ఎన్నటికీ భంగము చేయబడదు.* క్రీస్తు యొక్క నూతన నిబంధన ఎన్నటికీ భంగము చేయబడకుండ ఏవిధంగా నిలిచియుంటుందని మనం ఆశ్చర్యపోవచ్చు. దేవుడు నిబంధనలోని తన పాత్రను ఆయన నిర్వర్తిస్తాడు; నెరవేరుస్తాడు. మొదటి నిబంధనలోను తన కర్తవ్యాన్ని ఆయన సంపూర్ణంగా నెరవేర్చాడు కానీ ఇది దానికంటే ఎంతో ఘనమైనది. సంఘము ఈ క్రొత్త నిబంధనను మరచిపోవచ్చు గాని, అందులోనుండి వారు తొలగిపోవచ్చు గాని, నిబంధన మాత్రం నిలిచియుంటుంది (గలతీయులకు 5:2-4; హెబ్రీయులకు 6), క్రీస్తుతో తన నిబంధన యెడల సంఘము నమ్మకముగాయుంది. అట్లు లేనిదైతే అది సంఘమే కాదు.

6. *నూతన నిబంధన అంతము లేనిది.* హెబ్రీ పత్రిక (క్రొత్త నిబంధనలో నూతన నిబంధన గురించి ఎక్కువగా ప్రస్తావించబడిన గ్రంథం) యిలా ప్రారంభమవుతుంది:

> పూర్వకాలమందు నానాసమయములలోను నానా విధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను (హెబ్రీయులకు 1:1, 2).

ఈ లోకమునకు క్రీస్తు రాకతో మనం "చివరి దినములలోనికి" వచ్చాము. అంటే ఆఖరి నిబంధన ఏర్పాట్లలో మనమున్నాము. యేసు ప్రభువే దేవుని "ఆఖరి మాట." ఎవరైనా రక్షణ పొందాలంటే ఆయన ద్వారానే పొందాలి. ఈ నిబంధనకు ప్రత్యామ్నాయమేదీ లేదు. యిర్మీయా

31:31-34 వాక్య భాగం క్రొత్త నిబంధనలో పూర్తిగా పేర్కొనబడింది. హెబ్రీయులకు 8:8-12లో మాత్రమే పాత నిబంధన అంత్య దశకు చేరుకున్నదని తెలియజెప్పుటకు యిర్మీయా యొక్క ప్రవచనములను ఇక్కడ ఉదహరించారు: "ఆయన క్రొత్త నిబంధన అని చెప్పుటచేత మొదటిది పాతదిగా చేసియున్నాడు. ఏది పాతగిలి ఉడిగిపోవునో అది అదృశ్యమగుటకు సిద్ధముగా ఉన్నది" (హెబ్రీయులకు 8:13). మరో మాటలో చెప్పాలంటే, నూతన నిబంధన శాశ్వతకాలం నిలుచునది.

7. *సంపూర్ణ క్షమాపణను నూతన నిబంధన యిస్తుంది.* తమ దేవునితో సహవాసాన్ని కొనసాగించడానికి ఇశ్రాయేలీయులకు పాత నిబంధనలో కొన్ని బలులు (మరింత సమాచారం, విధులను గురించి లేవీయకాండమును చూడు) సూచించబడ్డాయి కానీ, వారిలో ఏదో ఒకటి కొదువయింది. ఒక్కసారే పాపములను తొలగించుకునే శక్తి వారి దగ్గరుండేది కాదు. కాబట్టి వారు క్షమాపణ కోసం మాటిమాటికి బలులను అర్పించవలసి వచ్చేది. యిర్మీయా క్రొత్త నిబంధనను గురించి చెప్తూ, "పాపములు ఇకమీదట నెన్నడూ జ్ఞాపకము చేయబడకుండునట్లుగా" గాకుండా పాపములను తిరిగి జ్ఞాపకం తెచ్చేవిగా వారి బలులు ఉండేవి. అయితే క్రీస్తు సిలువలో చనిపోవడం వలన ఇదంతా మారిపోయిందని హెబ్రీ పత్రిక చెప్తుంది. ఇదివరకటి బలులేవీ కూడా చేయలేని పనిని ఆయన చేసిన బలి పూర్తిచేయగలిగింది.

> అయితే క్రీస్తు రాబోవుచున్న మేలులవిషయమై ప్రధానయాజకుడుగా వచ్చి, తానే నిత్యమైన విమోచన సంపాదించి, హస్తకృతము కానిది, అనగా ఈ సృష్టి సంబంధము కానిదియు, మరి ఘనమైనదియు, పరిపూర్ణమైనదియునైన గుడారముద్వారా, మేకలయొక్కయు, కోడెల యొక్కయు రక్తముతో కాక, తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను. ఏలయనగా మేకల యొక్కయు, ఎడ్లయొక్కయు రక్తమును, మైలపడిన వారిమీద ఆవుదూడ బూడిదె చల్లుటయు, శరీరశుద్ధి కలుగునట్లు వారిని పరిశుద్ధపరచినయెడల, నిత్యుడగు **ఆత్మ** ద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము నిర్జీవ క్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో ఎక్కువగా శుద్ధిచేయును …
>
> ఈ హేతువుచేత మొదటి నిబంధన కాలములో జరిగిన అపరాధములనుండి విమోచనము కలుగుటకై ఆయన మరణము పొందినందున, పిలువబడిన వారు నిత్యమైన స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానమును పొందు నిమిత్తము ఆయన క్రొత్త నిబంధనకు మధ్యవర్తియై యున్నాడు (హెబ్రీయులకు 9:11-15).

> అందువలన నిజమైన పరిశుద్ధస్థలమును పోలి హస్తకృతమైన పరిశుద్ధస్థలములలో క్రీస్తు ప్రవేశింపలేదు గాని, యిప్పుడు మనకొరకు దేవుని సముఖమందు కనబడుటకు పరలోకమందే ప్రవేశించెను. అంతేకాదు ప్రధానయాజకుడు ప్రతి సంవత్సరము తనది కాని రక్తము తీసికొని పరిశుద్ధస్థలములోనికి ప్రవేశించినట్లు, ఆయన అనేక పర్యాయములు తన్నుతాను అర్పించుకొనుటకు ప్రవేశింపలేదు. అట్లయినయెడల జగత్తుపునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసివచ్చును. అయితే ఆయన యుగముల సమాప్తియందు తన్నుతానే బలిగా అర్పించుకొనుటవలన పాపనివారణ చేయుటకై యొక్కసారే ప్రత్యక్షపరచబడెను. మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును. అలాగుననే క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తనకొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపము

లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును (హెబ్రీయులకు 9:24-28).

## నూతన నిబంధన యొక్క ప్రభావం

యిర్మీయా ప్రకటించిన యేసుని గూర్చిన ప్రభావమును తన గ్రంథములో పేర్కొననప్పటికీ క్రొత్త నిబంధన పేర్కొనెను - ప్రత్యేకంగా హెబ్రీయులు. వాక్యమును వ్యాఖ్యానిస్తూ నిబంధనల మధ్యనున్న వ్యత్యాసాన్ని చూడక ఈనాడు వ్యాఖ్యానిస్తున్నారు. అందువలన నానా అనార్థాలు, విపరీతార్థాలు చోటుచేసుకుంటున్నాయి. హెబ్రీయులకు 8-10 అధ్యాయాలలో నూతన నిబంధనను గురించి ఇవ్వబడిన భావములు కొన్నింటిని పరిశీలించుదాము.

1. *యేసు ద్వారా పాత నిబంధన యాజకత్వము నిర్మూలించబడింది* (చూడు 7:1-8:13). యేసు మనకున్న ప్రధాన యాజకుడు, ఆయన తప్ప మనకింకెవ్వరూ అవసరంలేదు. నిజానికి, ఇప్పుడు నిలిచియున్న వాటిలో సరియైన యాజకత్వము క్రీస్తుదేనని క్రొత్త నిబంధన తెలియజేస్తుంది. క్రైస్తవులుగా మనం రాజులైన యాజకసమూహముగా (1 పేతురు 2:9, 10) మరియు విశ్వాస యాజకులముగా పిలువబడుతున్నాము. క్రీస్తు మనకొరకు విజ్ఞాపనము చేస్తున్నాడు కాబట్టి మనకింక ఈలోక మానవ విజ్ఞాపనకర్తలు అవసరం లేదు. "దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు" అని పౌలు 1 తిమోతి 2:5లో చెప్తున్నాడు.

2. *యేసును బట్టి పాత నిబంధనలోని ఆరాధన స్థలం మార్పుచేయబడింది* (చూడు 9:1-11). క్రీస్తు ద్వారా ఆరాధించుటకు నిర్దిష్టమైన ప్రదేశం అంటూ ఏదీ లేదు. ఇశ్రాయేలీయుల ఆరాధన స్థలమునకు ప్రత్యక్షగుడారము (అరణ్యములో ఇశ్రాయలీయులు ఏర్పరచుకున్న తాత్కాలిక ఆరాధన స్థలము) మరియు యెరూషలేము దేవాలయము ప్రధానముగా ఉండగా, క్రైస్తవ విశ్వాసులకు మాత్రం ప్రత్యేకంగా స్థలపరంగా ఏ నిర్దిష్ట స్థలము లేదు. అంతేగాక, క్రీస్తును నమ్మి ఆయనకు విధేయులైనవారి హృదయములే ఆరాధన స్థలములు (యోహాను 4:21-24). క్రైస్తవులు ఎక్కడయినా దేవున్ని ఆరాధించవచ్చు.

3. *యేసు క్రీస్తు ద్వారా, పాత నిబంధన బలులు ఇక చెల్లవు* (చూడు 9:12-10:18). తాత్కాలిక బలులలోని అసంపూర్ణత, లోపములన్నియు క్రీస్తు చేసిన ఒకే సంపూర్ణ బలి ద్వారా సరిచేయబడ్డాయి. "దేవుని గొఱ్ఱెపిల్ల" లోక పాపముల నిమిత్తం అర్పింపబడగా పాత బలులు ఎలా చెల్లగలుగుతున్నాయి?

4. *క్రీస్తు ద్వారా నూతన నిబంధన పాత నిబంధనను అధిగమించాలి.* ఈ విషయం హెబ్రీ పత్రికలో స్పష్టముగా చెప్పబడకపోయినను, ఇది ఇలాంటి భావమునే ఇస్తుంది. దేని గురించి అయితే పాత నిబంధనలో చెప్పబడిందో దాని నిజమైన అర్థము, ప్రాముఖ్యత, దాని నెరవేర్పు గురించి క్రొత్త నిబంధన గ్రంథకర్తలు వివరించడమును చూస్తే దీని పట్ల మనం మరింత శ్రద్ధను చూపవలసియుందని అవగతమవుతుంది. ఆత్మ ప్రేరేపితమైన ఈ వివరణలు మనం క్రొత్త నిబంధనను అర్థం చేసుకోవడానికే గాకుండా, పాత నిబంధనను సరిగా వ్యాఖ్యానించుటకు సహాయపడతాయి. నూతన నిబంధన అనే కళ్ళద్దాల ద్వారా చదివినప్పుడే పాత నిబంధన మనకు అర్థమవుతుంది.

దేవుడు తన చిత్తమును నెమ్మదిగా, క్రమముగా బయలుపరిచాడు. తన సృష్టికి గల

కారణాలు, లక్ష్యం, తన ప్రణాళికను నెమ్మదిగా ఆయన విశదపరిచాడు. అలాగే వాక్యంలో వ్రాయబడిన ప్రత్యక్షత కూడ నెమ్మదిగానే బయలుపడింది. అంటే పాత నిబంధనలో ప్రాముఖ్యమైనవిగా ఎంచబడినవి (యాజకత్వం మరియు బలులు) క్రీస్తు యొక్క వెలుగులో పరిశీలించబడి, గైకొనాలి గాని క్రైస్తవులు వాటిని అలాగే గైకొనకూడదు. పాత నిబంధనలో వ్రాయబడినవి "మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడినవి" (రోమీయులకు 15:4; 1 కొరింథీయులకు 10:6-11) అని క్రొత్త నిబంధన బోధిస్తుంది. కాబట్టి వాటికి ఏ ప్రాముఖ్యత లేదు అని వాటి అర్థం కాదు. వాటిని చదవడం ద్వారా మనం ఎంత గ్రహించగలం, నేర్చుకోగలం అవి కూడ మనకు దేవుని పవిత్రమైన వాక్యములే! దేవుని మెస్సీయ అయిన క్రీస్తు యేసు వెలుగులోనే అవి వ్యాఖ్యానించబడాలి. ఇది వరకే క్రొత్త నిబంధనలో వ్రాయబడడం మనం చూశాము.

తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన అద్భుత వరం పాత నిబంధన. తనతో దైవ నిబంధన సహవాసమునకు పిలిచిన దేవుడు తన పక్షమున చేసిన కృపాసహిత కార్యమిది. వారికివ్వబడిన ఉన్నత పిలుపునకు అనుగుణంగా వారు జీవించలేకపోవడం ఎంతో విచారకరం. దేవుడు కృప, కనికరం గలవాడు కాబట్టి వారిని అలాగే వదిలివేయలేదు. ఆయన నూతన నిబంధనను వాగ్దానం చేసి, తన కుమారుని బలిద్వారా అందులోనికి వారిని పిలుస్తున్నాడు. ఆయన ఎంతో కనికరముతో ఇచ్చిన నిబంధనలో మనం ఉండగలిగే ధన్యతే గాకుండా క్రైస్తవులుగా ఆ నిబంధనలో దేవునికి నమ్మకస్థులైయుండుటకు సవాలు చేయబడుతున్నారు.

---

## పాత మరియు క్రొత్త "నిబంధనలు"

మన పరిశుద్ధ గ్రంథంలో రెండు విభాగాలున్నాయి. పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన. యిర్మీయా చెప్పిన క్రొత్త నిబంధన వాగ్దాన నెరవేర్పు మరియు హెబ్రీ పత్రికవలె (చూడు 9:15) క్రొత్త నిబంధన గ్రంథకర్తలు దాని నిశ్చయపరచడం ఈ విభజనకు సంబంధముంది. పాత నిబంధనను స్థాపించడం, ఆ నిబంధన ద్వారా ఇశ్రాయేలుతో దేవుడు కార్యములు జరిగించడం పాత నిబంధనలో పేర్కొనబడగా, యేసు క్రీస్తు ద్వారా తేబడిన నూతన నిబంధన గురించి క్రొత్త నిబంధన పేర్కొంటుంది.

ఖచ్చితంగా చెప్పాలంటే, పరిశుద్ధ గ్రంథంలోని రెండు విభాగములు "పాత ఒడంబడిక" (old covenant) మరియు "నూతన ఒడంబడిక" (new covenant) అని పిలువబడాలి. లాటిన్ భాషలో బైబిలును తర్జుమా చేసినప్పుడు *diatheke*, ("covenant") అన్న గ్రీకు పదమును *testamentum* ("testament") అని అనువదించారు. దాని ఫలితంగానే మనం ఇప్పుడు "పాత నిబంధన" (Old Testament) మరియు "క్రొత్త నిబంధన" (New Testament) అని పలుకుతున్నాము. అంటే ఒక రెండు నిబంధనలను గురించి వివరిస్తున్నాయని అర్థము. రెండు నిబంధనలలోని ప్రాముఖ్యమైన దానిని అనువాద సమయంలో మనం కోల్పోయాము కానీ జాగ్రత్తగా గమనిస్తే, వాక్య లేఖనములలో అది స్పష్టముగా కనబడుతుంది.

---

## దేవుడు "మరచిపోగలడా"?

క్రొత్త నిబంధన గురించి తెలియజేస్తూ, "... వారి పాపములను యిక నెన్నడును జ్ఞాపకము చేసికొనను" (యిర్మీయా 31:34) అని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. మరచిపోవడమంటే అదొక బలహీనత అని, విషయాన్ని జ్ఞాపకమునకు తెచ్చుకోలేని అశక్తత అని మనం భావిస్తుంటాము. అలా అనుకంటే సర్వ శక్తిమంతుడైన దేవుడు పాపములను "మరచిపోగలడా"?

నిజానికి, మనం ఒక వస్తువును ఎక్కడో పెట్టి మర్చిపోయిన రీతిగా దేవుడు మన పాపములను మర్చిపోడని వాక్యం బోధిస్తుంది. అంతేగాక "మరచిపోవడమంటే" మనకు వ్యతిరేకంగానున్న పాపములను ఆయన ఎన్నటికీ మన మీద నిలుపడని అర్థము. మన తప్పిదములన్నిటిని దేవుడు గుర్తుంచుకుంటాడని పాత మరియు క్రొత్త నిబంధనలు చెప్తున్నాయి. కాని క్రీస్తు ద్వారా మనకు లభించిన క్షమాపణను బట్టి, వాటిని అసలు మనం చేయనట్లైయింది.

దేవుని వలె "క్షమించి మర్చిపోవాలని" ఇతరులు చెప్పడం మనం వినే ఉంటాము. అంటే, ఇతరులు మన యెడల చేసిన తప్పులను పూర్తిగా మర్చిపోగల సామర్థ్యం మనకుందని అర్థము. ఒకవేళ మనం నిజంగానే వారిని క్షమించగలిగినట్లయితే, వారు మనకు అసలు గుర్తేలేనట్లు, వారి తప్పులను బట్టి వారిని నిందించకుండా యుంటాము. దీనినే దేవుని వలె క్షమించడం, మర్చిపోవడం అంటుంటాము. దేవుడు కూడ ఇదే చేశాడు.

> ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువుల నిజస్వరూపము గలదికాదు గనుక ఆ యాజకులు ఏటేట ఎడతెగకుండ అర్పించు ఒక్కటే విధమైన బలులు వాటిని తెచ్చువారికి ఎన్నడును సంపూర్ణ సిద్ధి కలుగజేయ నేరవు. ఆలాగు చేయగలిగినయెడల సేవించువారొక్కసారే శుద్ధపరచబడిన తరువాత వారి మనస్సాక్షికి పాపజ్ఞప్తి ఇకను ఉండదు గనుక వాటిని అర్పించుట మానుదురు గదా. అయితే ఆ బలులు అర్పించుటచేత ఏటేట పాపములు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. ఏలయనగా ఎడ్లయొక్కయు, మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము (హెబ్రీయులకు 10:1-4).

యేసు యొక్క రాక మరియు సిలువలో ఆయన మరణము ద్వారా యిర్మీయా 31లోని వాగ్దానం నెరవేరింది అని ఇక ఎన్నడునూ జ్ఞాపకంచేయబడవు. కాబట్టి యేసుని గురించిన వార్త "శుభవార్త" అనడంలో ఏ మాత్రం విచిత్రం కాదు.